
## మోతాదు :

వర్మి కంపోస్టును రైతులు ఎకరాకు 8-12 క్వింటాళ్ళ వరకు వివిధ పంటలకు వాడవచ్చు. పండ్ల తోటలకు కూడా బాగా ఉపకరిస్తుంది. ప్రతి చెట్టుకు 5-10 కిలోల వరకు రువును వెయ్యటం వలన మంచి ఫలితాలను సాధించవచ్చు. 1000 వానపాములను కొనటానికి సుమారుగా రూ. 500/- ఖర్చు అవుతుంది. తరువాత ఇవి పెరిగి తదుపరి కంపోస్టుకు ఉపయోగపడతాయి. వర్మి కంపోస్టును తయారు చేస్తున్న రైతులు నుండి కూడా అవసరమైన వానపాములు పొందవచ్చును.



వర్మి కంపోస్టు లో పోషక విలువలు

| పోషకము | విలువ శాతం |
|---|---|
| సేంద్రియ కర్బనం | 20-25 % |
| నత్రజని | 1.5 - 2.0% |
| భాస్వరం | 0.5 - 1.5% |
| పొటాషియం | 0.5 - 1.0% |
| కాల్షియం | 0.4 - 0.8% |
| మెగ్నీషియం | 0.3 - 0.6 % |
| గంధకము | 100 - 500 ppm |
| ఇనుము | 6.7 - 9.3 ppm |
| రాగి | 2.0 - 9.5 ppm |
| జింక్ | 5.7 - 11.5 ppm |


మరిన్ని వివరాలకు సంప్రదించండి :
డా॥ బి. వెంకటేశ్వర్లు- డైరెక్టర్

**క్రిషి విజ్ఞాన కేంద్రం, రంగారెడ్డి జిల్లా**

**కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రిడా)**

హయత్‌నగర్, హైదరాబాద్ - 501 505.

ఫోన్ : 040-24200732

ఇ-మెయిల్ : kvk@crida.in

వెబ్‌సైట్ : http://www.crida.in



Technical Brochure 5/13


# వర్మి కంపోస్టు





ఎస్.ఎమ్. విద్యాశేఖర్




**క్రిషి విజ్ఞాన కేంద్రం, రంగారెడ్డి జిల్లా**

**కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రిడా)**

హయత్‌నగర్ పరిశోధన క్షేత్రము, హైదరాబాద్ - 501 505.

వానపాములను ఉపయోగించి ఎరువు తయారు చేయు విధానాన్ని వర్మి కంపోస్టు (వానపాముల ఎరువు) అంటారు. వానపాములు పనికి రాని సేంద్రీయ వ్యర్థాలను తిని కాలుష్య నివారణకు తోడ్పడటమే కాకుండా కొద్ది సమయంలోనే తక్కువ ఖర్చుతో విలువైన ఎరువును రైతుకు సమకూరుస్తాయి. మామూలుగా తయారు చేసే కంపోస్టు కన్నా వర్మి కంపోస్టులో



పోషక విలువలు ఎక్కువగా. వర్మి కంపోస్టులో నత్రజని, భాస్వరం, పోటాష్ పోషకాలు 1.60, 5.04 మరియు 0.80 శాతంగా ఉన్నాయి. సూక్ష్మ పోషకాలు కూడా పశువుల ఎరువు కన్నా 50 శాతం అధికంగా వుంటాయి. అవికాక పైరు పెరుగుదలకు దోహదపడే ఇతర సేంద్రీయ రసాయనాలు కూడా వున్నాయి.

**వర్మి కంపోస్టు తయారికి కావలసిన వస్తువులు :**


బొరియలు చేయని వానపాములు రకాలు (యూడ్రిలస్ యూగినే, అయిసీనియా ఫోటిడా, పెరియానిక్స్ ఎక్స్‌క్రీటస్, లుంబ్రికస్ రుబెల్లస్) 1 చ.మీ.కు 1000 చొప్పున కావాలి. సేంద్రీయ శేష వ్యర్థపదార్థాలైన చెత్త, ఆకులు, పేడ, పండ్ల తొక్కలు, కూరగాయల వ్యర్థపదార్థాలు 10 చ.మీ. మడికి 700-800 కిలోలలు కావలయును. పందిరి వేయడానికి వరిగడ్డి, తాటాకులు, గోనె సంచులు కావాలి.

**వర్మి కంపోస్టు బెడ్‌లను తయారు చేయు విధానము :**

భూమికి సమాంతరంగా పాక క్రింద దీర్ఘ చతురస్రాకారములో 1 మీ. వెడల్పు, వీలైనంత పొడవు, 0.5 మీ. లోతు వర్మి కంపోస్టు బెడ్‌లను తయారు చేసుకోవాలి. ఈ బెడ్‌ల అడుగు భాగము గట్టిగా ఉంటే మంచిది. బెడ్ అడుగున నేలపై నీటిని చల్లి, ఎండు ఆకులు, గడ్డి చెత్త పదార్థాలను 15 సెం.మీ. మందం ఉండేటట్లుగా వేయాలి. వీటి పై చీకిన ఎరువులను 15 సెం.మీ. మందములో రెండవ పొరగా వేయాలి. రెండవ పొర



మీద పశువుల మూత్రం పెంట కలిపిన నీటిని పలుచగా చల్లి 48 గంటల వరకు ఉంచాలి. తరువాత 1 చ.మీ.కు 1000 వానపాములు ఉండేటట్లుగా వదలాలి. వ్యర్థమైన, పాక్షికంగా కుళ్ళిన సేంద్రీయ పదార్థాలను 20 సెం.మీ. మందం ఉండేటట్లు వానపాముల మీద పరవాలి. బెడ్ పైన పాత గోనె సంచులను గాని, వరిగడ్డిని గాని పరవాలి. ఇలా చేయటం వలన తేమను కాపాడవచ్చు మరియు వానపాములను కప్పలు, పక్షులు, చీమల నుండి రక్షణ కల్పించవచ్చు. వానపాములు వదిలిన బెడ్‌లపై ప్రతి రోజు కొద్దిగా నీరు చల్లుతుండాలి. బెడ్‌లో 30-40 శాతం తేమ ఉండాలి. రెండు నుంచి రెండున్నర నెలల్లో వర్మి కంపోస్టు తయారవుతుంది. చయారైన కంపోస్టు నల్లగా తేలికగా ఉంటుంది. ఎలాంటి చెడు వాసన వుండదు. ఉదజని సూచిక 70 శాతం ఉంటుంది. వానపాములు పైకి వచ్చి వుంటాయి. ఈ దశలో 3-4 రోజులు నీటిని చల్లడం ఆపితే వానపాములు తేమను వెతుక్కుంటు బెడ్ అడుగు భాగానికి చేరుకుంటాయి. తయారైన కంపోస్టును కుప్పగా చేసి, ఒకరోజు ఉంచి, 3 మి.మీ. జల్లెడతో జల్లించి సంచుల్లో నింపాలి మరియు నీడ గల ప్రదేశాలలో నిల్వ ఉంచుకోవాలి. ఈ విధంగా ఏడాదికి 5-6 సార్లు కంపోస్టు తయారు చేసుకోవచ్చు. ఎరువును తొలగించిన బెడ్ల పైన వ్యర్థపదార్థాలను 45 సెం.మీ. ఎత్తు వరకు పరచి మరల పైన చేసిన విధంగా కంపోస్టును తయారు చేసుకోవచ్చు.



**వర్మికంపోస్టు వాడు విధానం**

| పంట | మోతాదు ఎకరాకు | వాడు సమయం |
|---|---|---|
| వరి | 1 టన్ను | నాటిన తర్వాత |
| చెరకు | 1 ½ టన్నులు | దుక్కిలో |
| పత్తి | 1 టన్ను | దుక్కిలో |
| మిరప | 1 టన్ను | దుక్కిలో |
| వేరుశనగ | ½ టన్ను | దుక్కిలో |
| పొద్దు తిరుగుడు | 1 ½ టన్నులు | దుక్కిలో |
| మొక్కజొన్న | 1 టన్ను | దుక్కిలో |
| పసుపు | 1 టన్ను | దుక్కిలో |
| ద్రాక్ష | 1 టన్ను | దుక్కిలో |
| నిమ్మ, దానిమ్మ, బత్తాయి, రేగు, జామ | 2 కిలోలు ఒక్కో చెట్టుకు | చెట్టు నాటునప్పుడు 1-2 ఏళ్ళ వయస్సు చెట్లలో పూతకు ముందు |
| మామిడి, కొబ్బరి | 2 కిలోలు ఒక్కో చెట్టుకు | చెట్లు నాటినపుడు |
| | 5 కిలోలు ఒక్కో చెట్టుకు | 1 నుండి 5 ఏళ్ళ చెట్లకు |
| | 10 కిలోలు ఒక్కో చెట్టుకు | 6 నుండి 9 ఏళ్ళ చెట్లకు |
| | 20 కిలోలు ఒక్కో చెట్టుకు | 10 ఏళ్ళపైబడిన చెట్లకు |
| ఉల్లి, వెల్లుల్లి, టొమాటో, బంగాళదుంప, బెండ, వంకాయ, క్యాబేజి, కాలిఫ్లవర్ మొ॥ | 1 నుంచి 1 ½ టన్నులు | దుక్కిలో |
| శ్రీగంధం, టేకు, ఎర్రచందనం, మాంజియం | 3 కిలోలు ఒక్కో చెట్టుకు | చెట్టు నాటునప్పుడు |